# RAF SECTOR

## NEWS CLIP

## 22/03/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Enadu (Nagari,AP.)**

# శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు

**ఎలకాటూరు(నింద్ర), న్యూస్‌టుడే:** ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు సీఆర్పీఎఫ్ బలగాలను ఏర్పాటు చేసినట్లు పుత్తూరు డీఎస్పీ సౌమ్యలత తెలిపారు. మండల పరిధిలోని ఇరుగువాయి, ఇరుగువాయి దళితవాడ, ఎలకాటూరు దళితవాడ, ఎలకాటూరు, నింద్ర దళితవాడ, నింద్ర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం సీఆర్పీఎఫ్. బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు భయాందోళనకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులున్నా సీఆర్పీఎఫ్ బలగాలు, పోలీసులు అండగా ఉంటారన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నగరి రూరల్, పుత్తూరురూరల్ సీఐలు వెంకటేశ్వర్లు, శైవప్రసాద్, నింద్ర, విజయపురం, నారాయణవనం, పిచ్చాటూరు ఎస్సైలు వెంకటరమణ, నాగరాజు, దస్తగిరి, రామాంజనేయులు, నింద్ర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎలకాటూరులో కవాతు చేస్తున్న సీఆర్పీఎఫ్ బలగాలతో పుత్తూరు డీఎస్పీ సౌమ్యలత

**Sakshi (Kadapa,AP.)**

# పోలీసుల నిఘా పెంపు..!

- సబ్‌డివిజన్‌లో 1785 మంది బైండోవర్
- సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- నిర్భయంగా ఓటు వేయాలని ప్రజలకు భరోసా
- నియోజకవర్గంలో సీఆర్‌పీఎఫ్ బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

ప్రొద్దుటూరు క్రైం : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఘర్షణలు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో సబ్‌డివిజన్‌లోని రాజుపాళెం, ప్రొద్దుటూరు రూరల్ మండలం, చాపాడు మండలాల్లో పోలీసులు నిఘా పెట్టారు. ప్రశాంత ఎన్నికలను నిర్వహించడానికి పోలీసులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. ప్రొద్దుటూరు శివారులోని నలుమార్గాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రౌడీ షీటర్లతో పాటు గతంలో గొడవలు సృష్టించిన వారు, దౌర్జన్యాలకు పాల్పడిన వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. సమస్యాత్మక గ్రామాలకు వెళ్లి గొడవలు పెట్టుకోవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని కొత్తపల్లె, చెన్నంరాజుపల్లి, పెద్దశెట్టిపల్లి, కామనూరు, నక్కలదిన్నె, నంగనూరుపల్లి, శంకరాపురం, చౌడూరు, రాజుపాళెం మండలంలోని కొర్రపాడు, రాజుపాళెం, వెలవలి, పర్లపాడు, పొట్టిపాడు, చిన్నశెట్టిపల్లె, పగిడేల, గోపల్లె, టంగుటూరు తదితర గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా పోలీసులు గుర్తించారు. గత ఎన్నికల్లో గొడవలు జరిగిన ప్రాంతాల్లో అదనపు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లు భయభ్రాంతులకు గురి కాకుండా సీఆర్‌పీఎఫ్ బలగాలతో గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నారు.

**చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు :**

నియోజకవర్గంలోని నాలుగు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు మద్యం, నగదు, చీరెలు, తదితర వస్తువులను అక్రమంగా తరలించకుండా చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. బస్సులు, జీపులు, కార్లు, స్కూటీలపై ప్రత్యేకంగా నిఘా పెట్టి తనిఖీలు చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం పెద్ద ఎత్తున చీరెలు, నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే

**Andhra Jyoti (Kadapa,AP.)**

# పోలీసు కవాతు

రాజుపాళెం, మార్చి 21: ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రూరల్ సీఐ భాస్కర్‌గౌడ్, రాజుపాళెం ఎస్‌ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాజుపాళెం మండలంలో పోలీసు కవాతు నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ జవాన్లు కొర్రపాడు, టంగుటూరు, రాజుపాళెం తదితర గ్రామాల్లో గ్రామంలోని ప్రతి వీధిని కలియతిరిగారు. ప్రజలకుపోలీసు భరోసా ఉన్నామనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.



**Eenadu (Kadapa,AP.)**

# గ్రామాల్లో పోలీసుల కవాతు

**చాపాడు, న్యూస్‌టుడే :** సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు పోలీసులు కవాతు నిర్వహించారు. గురువారం సీఆర్‌పీఎఫ్ బలగాలు నక్కలదిన్నె, తిప్పిరెడ్డిపల్లె, అనంతపురం, కుచ్చుపాప, వి. రాజుపాళెం గ్రామాల్లో పర్యటించారు. ఎస్‌ఐ నరేంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న బెటాలియన్ పోలీసులు

Andhra Jyoti (Kadapa,AP.)

# మాలేపాడులో నాకాబందీ

ఎర్రగుంట్ల, మార్చి 21: ఎర్రగుంట్ల మండలంలోని మాలేపాడులో గురువారం తెల్లవారుజామున ఎర్రగుంట్ల రూరల్ సీఐ కొండారెడ్డి ఆధ్వర్యంలోని పోలీసులు నాకాబంది నిర్వహించారు. గ్రామంలోని వివిధ వీధుల్లో పర్యటించారు. అలాగే అనుమానం ఉన్న చోట్ల తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని రావిచెట్టు వద్ద గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనానియమావళిని అందరికీ వివరించారు.

ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయని సీఐ కొండారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్భయంగా ఓటేసుకోండి

- అరాచక శక్తుల సమాచారం ఇవ్వండి
- స్వేచ్ఛాయుత ఓటింగ్‌కు భరోసా
- కవాతులో డీఎస్పీ పిలుపు





నగరంలో డీఎస్పీ మాసూంబాష ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ పోలీసుల కవాతు - ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న డీఎస్పీ

కడప (క్రైం), మార్చి 21: శాంతియుత, ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుత ఓటింగ్ నిర్వహించుకునే పరిస్థితులు కల్పించాం. నిర్భయంగా ఓటు వేసుకోండి కడప డీఎస్పీ షేక్ మసుంబాష ప్రజలకు పిలుపునిచ్చారు. కడప నగరంలో గురువారం ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ ఆదేశాల మేర కేంద్ర బలగాలు (సీఆర్‌పీఎఫ్), స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. కోటిరెడ్డిసర్కిల్ నుంచి ప్రారంభమైన కవాతు పాతబస్టాండు, ఏడు రోడ్ల కూడలి, వన్‌టౌన్ పోలీసుస్టేషన్, టీకేఎంవీధి, గోకుల్‌సర్కిల్ మీదుగా ఏడురోడ్ల కూడలి చేరుకుంది. అనంతరం ప్రజలనుద్దేశించి డీఎస్పీ మాట్లాడుతూ అరాచక, అసాంఘిక, సంఘ విద్రోహుల గురించి తెలిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అండగా ఉన్నామన్న ఆత్మస్థైర్యాన్ని నింపడమే కవాతు లక్ష్యమన్నారు. చట్టానికి ఎవరూ చుట్టం కాదని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే పోలీసు చర్యలు మరింత కఠినంగా ఉంటాయన్నారు. ఎన్నికలకు కేవలం 20 రోజులే వ్యవధి ఉందన్నారు. ఓటర్లను భయపెట్టేందుకు, ప్రలోభాలకు గురి చేసేందుకు కొందరు ప్రయత్నిస్తారని చెప్పారు. డబ్బులివ్వడం, మద్యం, చీరలు పంచడలాంటిది ఫలానా పార్టీకి, వ్యక్తికి ఓటు వేయమని బెదిరించడం లాంటివి చేసేవారి సమాచారం పోలీసులకు ఇవ్వాలన్నారు. ఎలాంటి దుస్సంఘటనలు లేని నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. కవాతులో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంతోష్‌కుమార్, మూడు ప్లాటూన్ల బలగాలు, ఇన్స్‌పెక్టర్లు విశ్వనాథరెడ్డి, చంద్రశేఖర్, పద్మనాభన్, శ్రీధర్‌నాయుడు, ఎస్ఐలు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



**Andhra Jyoti (Kadapa,AP.)**

# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

గాలివీడు, మార్చి 21: మండలంలోని వివిధ సమస్యాత్మక గ్రామాల్లో సీఆర్ఎఫ్ జవాన్లు, పోలీసు సిబ్బందితో కలిసి స్థానిక సీఐ శ్రీనాధరెడ్డి, ఎస్ఐ మంజునాథ్‌ల ఆధ్వర్యంలో గురువారం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన నాగూరువాండ్లపల్లె, నక్కలవాండ్లపల్లె, సీపీపల్లె, కడపవాండ్లపల్లె, నూలివీడు, గాలివీడు గ్రామాల్లో ప్రజలు, ఓటర్లతో ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం కవాతును నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే రౌడీషీటర్లు, చెడు ప్రవర్తన కలవారు రాబోయే ఎన్నికల్లో ఇబ్బందులు కలుగజేసే సుమారు 242 మందిపై గాలివీడు తహసీల్దార్ ఎదుట బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. నిత్యం మా సిబ్బంది గ్రామాల్లో సందర్శిస్తూ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.



గాలివీడులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు.

# నిర్భయంగా ఓటు వేయండి

లింగాల, మార్చి 21 : వచ్చే ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పులివెందుల సీఐ రామకృష్ణుడు ప్రజలకు తెలిపారు. గురువారం మండలంలో ఏ1 ఫ్యాక్షన్ గ్రామాలైన గునకనపల్లె, అంబకపల్లె, మురారిచింతల, కోమన్నూతల గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి భయాందోళన లేకుండా తమ ఓటు వేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగా ఆయా గ్రామాల్లో ఈ పోలీసు కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల ఎస్ఐ అమర్‌నాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామంలో పోలీసుల కవాతు

Eenadu (Kadapa,AP.)

# సీఆర్పీఎఫ్ బలగాల తనిఖీలు

## ఆర్డీవో కార్యాలయం వద్ద బందోబస్తు ★ వాహనాల్లో సోదాలు



బస్సులో తనిఖీలు చేస్తున్న సీఆర్పీఎఫ్ సిబ్బంది



ఆర్డీవో కార్యాలయం వద్ద సీఆర్పీఎఫ్ బందోబస్తు

**కడప నేరవార్తలు, న్యూస్‌టుడే :** ఎన్నికల సమీపిస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. కడప నగరానికి రెండు ప్లాటూన్ల సీఆర్పీఎఫ్ బలగాలు వచ్చాయి. గురువారం కడప ఆర్డీవో కార్యాలయం వద్ద సీఆర్పీఎఫ్ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఆర్డీవో కార్యాలయంలో ఆర్వోకు అందజేశారు. ఈ మేరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఉంచారు. అనంతరం ఏడురోడ్ల కూడలి వద్ద ఒకటో పట్టణ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనం మొదలుకుని బస్సుల వరకు ప్రతి ఒక్క వాహనాన్ని వదిలిపెట్టకుండా తనిఖీలు నిర్వహించారు. బ్యాగులతో వెళ్తున్న వారిని ఆపి పరిశీలించారు. బస్సులను ఆపి ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, సూట్‌కేసులను పరిశీలించారు. పలువురు డబ్బులతో వెళ్తున్నారు. వారి వద్ద ఆధారాలు ఉండడంతో పోలీసులు తనిఖీ చేసి పంపించారు. ఏడు రోడ్లను పోలీసులు చుట్టుముట్టారు. అన్ని ముఖ్యంగా నాలుగు చక్రాల వాహనాలను ఆపి పరిశీలించారు. త్వరలో మరిన్ని సీఆర్పీఎఫ్ బలగాలు రానున్నాయి. ఓటింగ్ పూర్తి అయ్యేంత వరకు కడపలోనే ఉంటారు. వీరు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తుంటారు. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక గ్రామాల్లో పర్యటిస్తారు. ప్రజలకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తారు.

## Photos of Deployment/ Fam-Ex Of RAF










**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**